## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

### డీఈవో రమేశ్‌కుమార్

ముస్తాబాద్, డిసెంబర్ 6: విద్యార్థులు లక్ష్యం కోసం పట్టుదలతో చదువుతేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని డీఈ వో రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఆవునూర్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల భయం ఉండకూడదని, శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశనం చేశా రు. విద్యార్థుల స్వయం రక్షణ శిక్షణా తరగతులను ఆయ న పరిశీలించారు. విద్యార్థులపై పాఠశాల సిబ్బంది పనితీరును అభినందించారు. ఇక్కడ సెక్టోరల్ అధికారులు శైలజ, పద్మజ, ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: ఆవునూర్ పాఠశాలలో విద్యార్థుల స్వయం రక్షణ శిక్షణను పరిశీలిస్తున్న డీఈవో రమేశ్‌కుమార్





ఎల్లారెడ్డిపేటలో నూతన దంపతులను, పెండ్లికొడుకును ఆశీర్వదిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

## పలుకరిస్తూ.. ఆశీర్వదిస్తూ

- శుభకార్యాలకు హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- సెల్ఫీలు దిగుతూ యువకుల సందడి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 6: మండల కేంద్రంలో పలు శుభకార్యాలకు హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌తో యువకులు 'రామన్నా.. ఒక్క సెల్ఫీ' అంటూ సందడి చేశారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి జ్యోతి–భాస్కర్ దంపతుల కుమారుడు అభిమన్యు, మిర్యాల్‌కార్ శ్రీనివాస్–కీ.శే. రూపారాణి కూతురు సృజన వివాహ వేడుకకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామన్న వస్తున్నాడంటూ తెలుసుకున్న యువకులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కేటీఆర్ ఓపికతో, అభిమానంతో వారిని పేరుపేరునా పలకరిస్తూ ఫొటోలు దిగుతూ అక్కడికి వచ్చిన వారిని సంతృప్తి పరిచారు. పెండ్లికి వచ్చిన బంధువులు, యువకులు, యువతులు సైతం రామన్నా.. ఒక్క సెల్ఫీ అంటూ ఫొటో దిగి ఎనలేని ఆనందాన్ని పొందారు.



ఎల్లారెడ్డిపేటలో రామన్నతో సెల్ఫీలు దిగుతున్న యువకులు

## అంబేద్కర్ సేవలు మరువలేనివి

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- గ్రామగ్రామాన అంబేద్కర్ వర్ధంతి
- రాజ్యాంగ నిర్మాతకు నేతల ఘన నివాళి



ఎల్లారెడ్డిపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తోట ఆగయ్య, నాయకులు



గంభీరావుపేట: గోరంటాలలో విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ విజయ



ఇల్లంతకుంట : మండల కేంద్రంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 6: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు గ్రామగ్రామాన రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొని మాట్లాడారు. పల్లె నుంచి ఢిల్లీ వరకు పాలనా విధానం, ప్రజాస్వామిక పాలన సిద్ధాంతాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు ఆరాధ్యుడయ్యాడని కొనియాడారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, ఎడ్ల సందీప్, మేగి నర్సయ్య, పందిల్ల పరశురాములు, ఎన్గందుల నర్సింలు, ఎల్లయ్య, కొప్పెలి రమేశ్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీ, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్‌వి, బీఆర్‌ఎస్‌వై, కాంగ్రెస్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, డిసెంబర్ 6: గోరంటాలలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా గంభీరావుపేటతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నేతలు గంద్యాడపు రాజు, కమ్మరి రాజారాం, సింగారపు నాగరాజుగౌడ్, ఎర్ర రామానుజగౌడ్, రాగిశెట్టి నారాయణ, ఎగదండి స్వామి, దోసల రాజు, కుతుబ్, గణేశ్, మల్యాల రాజవీర్, దళిత సంఘాల నేతలు, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల, డిసెంబర్ 6: బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ వర్ధంతి బీసీ స్టడీ సర్కిల్‌లో డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి అధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ హరీష్, సురేశ్, దివ్య, కిరణ్మయి, మురళి, ప్రసాద్, అనిత ఉన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఇక్కడ నాయకులు కొమ్ము బాలయ్య, శ్రీనివాస్, మనోహర్, చాడ శ్రీనివాస్, సం తోష్, భరత్, దేవేందర్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 6: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పసుల వెంకటి, జమాల్, వినయ్, రాజు, రామకృష్ణ, రవీందర్ రెడ్డి, సింహాద్రి, లింగం, ఉన్నారు.



సిరిసిల్ల టౌన్: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు,



ముస్తాబాద్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సెస్ డైరెక్టర్ పందుపట్ల అంజిరెడ్డి , నివాళులర్పిస్తున్న నేతలు



జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డైరెక్టర్ వెంకటస్వామి